బడుల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు


సిరికొండ ప్రతిభ హైస్కూల్‌లో బతుకమ్మలతో విద్యార్థులు, టీచర్లు


నగరంలోని వాసవి స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, పాఠశాలల్లో గురువారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయినులు సాంప్రదాయ దుస్తులు ధరించి బడులకు తరలివచ్చారు. అనంతరం ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థినులు, టీచర్లు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. పాఠశాల ఆవరణల్లో బతుకమ్మలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అందరూ బతుకమ్మ ఆడారు. వేడుకల్లో విద్యార్థినుల నృత్యాలు అలరించాయి. బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.


మాధవనగర్ రెయిన్‌బో స్కూల్‌లో..


నల్లవెల్లి జెడ్పీహెచ్ఎస్‌లో..


పద్మానగర్‌లోని శ్రీవిశ్వశాంతి పాఠశాలలో..


సేయింట్ జేవియర్స్ పాఠశాలలో..


సారంగాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు


బోర్గాం జెడ్పీహెచ్ఎస్‌లో బతుకమ్మ సంబురాలు





కాకతీయ ఒలింపియాడ్ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు.. పాఠశాలలో ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మ

క్లుప్తంగా

బీజేపీలో పలువురి చేరిక



డిచ్‌పల్లి: మండలంలోని వెస్లీనగర్ తండాకు చెందిన ఉప సర్పంచ్ అంబర్‌సింగ్ ఆధ్వర్యంలో తండా యువకులు గురువారం బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. వారికి బీజేపీ రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి, బీజేపీలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ ఎంబడి సంతోషం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సతీష్‌రెడ్డి, నాయకులు రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ



సిరికొండ: మండల కేంద్రంతో పాటు రావుట్ల, న్యావనంది, కుర్దుల్‌పేట్, నర్సింగ్‌పల్లి, జంగిలోడితండా, రాంచంద్రపల్లి తండాలో పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో రాజేంద్రకుమార్ గురువారం తనిఖీ చేశారు. కేంద్రాల్లో వసతులను ఆయన పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, నీటి వసతి కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఎమ్మార్వై గంగరాజం, బీఎల్‌వోలు ఉన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



సిరికొండ: విద్యార్థినులు ఆరోగ్యవంతమైన జీవితానికి నిత్యం పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో సుధారాణి తెలిపారు. మండలంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ.. రోజువారి ఆహారంలో ఆకుకూరలు ఎక్కువగా ఉండేలా తినాలని సూచించారు. డీసీపీ చైతన్య, సూపర్‌వైజర్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



ధర్పల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సంక్షేమశాఖ అధికారిణి రసూల్‌బీ పాల్గొని, మాట్లాడారు. బాలికలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఆడపిల్లలు వారి హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం పోషణపై వివరించారు. సీడీపీవో స్వర్ణలత ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ బుజ్జి, సరిత, భాగ్యలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

రెడ్డీల సంక్షేమానికి కృషి



నిజామాబాద్ రూరల్: రెడ్డీల సంక్షేమానికి కృషి చేస్తానని నుడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డి హామీ ఇచ్చారు. కాలూర్ గ్రామానికి చెందిన రెడ్డి సంఘ నాయకలు గురువారం ఆయనను నగరంలో సన్మానించారు. ఈసందర్భంగా ఈగ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో రెడ్డి సంఘ అభివృద్ధికి ఎమ్మెల్సీ కవిత, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తామన్నారు. సంఘ ప్రతినిధులు ప్రవీణ్‌రెడ్డి, గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, బాగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, లచ్చరెడ్డి, గంగాధర్‌రెడ్డి, చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం



సిరికొండ: సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి వినీల్ ఆర్మీ జనరల్ డ్యూటీ విభాగానికి ఎంపికయ్యాడు. దీంతో వినీల్‌ను గురువారం సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ నర్సయ్య జ్ఞాపిక అందజేసి, అభినందించారు.

బీఎస్పీ గెలుపు కోసం కృషి చేయాలి

డిచ్‌పల్లి: రాబోయే ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి విజయం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లికొండ నర్సయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం బీఎస్పీ రూరల్ నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఎన్నికల కార్యాచరణ విషయాల గురించి చర్చించారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా బొల్లారం రాజ్‌కుమార్, కార్యదర్శిగా మర్కంటి శ్రీనివాస్‌ను నియమించారు. నాయకులు పోతే ప్రవీణ్, సిలుముల గణేష్, ఎర్రోళ్ల గంగాధర్, హరీష్, కళ శ్రీనివాస్, జిన్న సంపత్ తదితరులు పాల్గొన్నారు.


బీఎస్పీ రూరల్ ఇన్‌చార్జిగా రాజ్‌కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న పల్లికొండ నర్సయ్య

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఖలీల్‌వాడి: ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అంగీకారం తెలుపుతాయని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మీ పేర్కొన్నారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం యూనియన్ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు ఐక్యంగా సమ్మె నిర్వహించడంతో ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి అంగీకరించిందన్నారు. యూనియన్ ప్రతినిధులు దేవగన్, స్వర్ణ, చంద్రకళ, రాజ సులోచన మంగాదేవి, శివరాజమ్మ, రమేష్ బాబు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పరామర్శ



వేల్పూర్ : మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి వేముల మంజుల మృతిచెందడంతో పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గురువారం రాత్రి మంత్రిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజుల అంత్యక్రియలకు సీఎం కేసీఆర్ శుక్రవారం వేల్పూర్‌కు రానున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. సీఎం హెలిప్యాడ్ కోసం వేల్పూర్‌లోని మినీ స్టేడియంను సిద్ధం చేశారు. ఉదయం పదిన్నర గంటలకు హెలిప్యాడ్ ద్వారా వేల్పూర్‌కు చేరుకొని 11 గంటలకు స్థానిక వైకుంఠధామంలో జరిగే అంత్యక్రియల్లో పాల్గొంటారని తెలిపారు.

మంత్రికి ఓదార్పు

హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో తల్లి మంజుల మరణించిన విషయం తెలియగానే వేల్పూర్‌లో ఉన్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బోరున విలపించారు. మంత్రి ఇంటికి చేరుకున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ రిక్క లింబాద్రి, ఐఐహెచ్ఎఫ్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్, మంత్రి వియ్యంకుడు దయానంద్‌రెడ్డి ఆయనను ఓదార్చారు.

బాజిరెడ్డి సంతాపం

డిచ్‌పల్లి : మంత్రి ప్రశాంత్‌రెడ్డి తల్లి మృతికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తన సంతాపాన్ని ప్రకటించారు. ప్రశాంత్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని, మంజులమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు.

సంక్షిప్తం

బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సాయిలు



నిజామాబాద్‌రూరల్: సారంగాపూర్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సాయిలు నియామకమయ్యారు. ఈసందర్భంగా గురువారం ఆయన కళాశాల రికార్డు రూమ్‌లను తనిఖీ చేసి అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధ్యాపకులు ప్రిన్సిపల్‌ను సన్మానించారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సుధీర్‌కు సన్మానం



సుభాష్‌నగర్: బీజేవైఎం జాతీయ, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, కార్పొరేటర్ ఎర్రం సుధీర్‌ను జాతీయ అధ్యక్షుడు, ఎంపీ తేజస్వీ సూర్య, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ గురువారం హైదరాబాద్‌లో సన్మానించి అభినందించారు. మున్ముందు మరింత ఉత్సాహంతో పని చేయాలని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బీజేపీ గెలుపులో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారని ఎర్రం సుధీర్ తెలిపారు.

బీజేపీ ఐటీ సెల్ కన్వీనర్‌గా రాజ్‌కుమార్



సుభాష్‌నగర్: బీజేపీ ఓబీసీ మోర్చా అర్బన్ అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్‌గా అట్కూరి రాజ్‌కుమార్, కంఠేశ్వర్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మారెడ్డి సురేష్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం వారికి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ నియామకపత్రాలు అందజేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి కోడూరు నాగరాజు, జిల్లా ఐటీసెల్ కన్వీనర్ నవీన్‌కుమార్, నాయకులు గిరిబాబు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా జక్రాన్‌పల్లి మండల సమావేశం



జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఎంపీపీ కుంచాల విమల అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో బ్రహ్మానందం, ఆయా గ్రా మాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంతోషమే కేసీఆర్ లక్ష్యం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో రజకసంఘం ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్‌నాగారం: కులవృత్తులకు ఆయువు పోసింది సీఎం కేసీఆర్ అని, అన్ని వర్గాల సంతోషమే ఆయన లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని శివాజీనగర్ మున్నూరుకాపు సంఘంలో గురువారం రజక సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ లాండ్రి షాపులకు, దోభి ఘాట్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ విద్యుత్‌ని అందిస్తూ భరోసా ఇస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి లలో బట్టలు ఉతికే కాంట్రాక్టును రజకులకు కేటాయించామన్నారు. మోడ్రన్ దోభి ఘాట్‌ల నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేయండి, మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. మేయర్ నీతూకిరణ్, బీఆర్ఎస్ నాయకులు సిర్పరాజు, ముదడం సుదర్శన్, బిక్షపతి, బగ్గాలి అజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువతకు అండగా ఉంటా

నిజామాబాద్‌నాగారం: నగర పరిధిలోని యువతకు ఏ కష్టమొచ్చిన, సమస్య వచ్చిన పరిష్కారిస్తూ ఎల్లవేళల అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం పెద్ద ఎత్తున యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా యువకులకు ఎమ్మెల్యే పార్టీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కార్యకర్తలను కంటిరెప్పలా కాపాడుతానన్నారు. అనంతరం యువకులు ఆయనను సన్మానించారు. మేయర్ నీతూకిరణ్, నూడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సిర్పరాజు, మల్లేష్‌యాదవ్, ధర్మపురి, అంతరెడ్డిదేవి, బోడిగం నరేష్, ఆకాష్, బబ్బు, కరిపే రాజు, రాజశేఖర్, రఘురామ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యువకులు



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చేవరకూ ఉద్యమిస్తాం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): అర్హులైన నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చే వరకూ ఉద్యమం కొనసాగుతోందని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. నగర శివారులోని బోర్గాం(పి) ప్రభుత్వ భూమిలో నగర కమిటీ ఆధ్వర్యంలో ఇళ్లస్థలాల కోసం చేపట్టిన భూపోరాటం గురువారం ఉద్రిక్తంగా మారింది. నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ వెంకటనారాయణ, ఎస్సైలు మహేష్, గంగాధర్, తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్, డీటీ మునీరుద్దీన్, ఆర్ఐ రాజేశ్వర్, సర్వేయర్ స్వప్న రెండోరోజు ప్రజాపంథా నాయకులతోపాటు పేదలతో చర్చించారు. వెంటనే స్థలంలో నుంచి వెళ్లాలని, కబ్జా చేయడానికి వీలులేదని పోలీసులు సూచించారు. వారు వెళ్లకపోవడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగో టౌన్‌కు తరలించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, నిరుపేదలు పాల్గొన్నారు.


సీపీఐ నాయకులతో మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

కష్టపడితే సాధించలేనిది ఏదీలేదు

మోపాల్: కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని, మీరు పొందిన పోలీస్ ఉద్యోగం దీనికి నిదర్శనమని జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. గతంలో బాజిరెడ్డి కోచింగ్ సెంటర్ ద్వారా కోచింగ్ తీసుకొని పోలీసు ఉద్యోగం సాధించిన యువతీ యువకులు గురువారం ఎమ్మెల్యే నివాసంలో బాజిరెడ్డి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జగన్ మాట్లాడుతూ.. బాజిరెడ్డి కోచింగ్ సెంటర్ ద్వారా శిక్షణ తీసుకొని ఉద్యోగం పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, కోచింగ్ డైరెక్టర్, డా. నీరడీ దినేష్, నాయకులు దేవేందర్, జెడ్పీటీసీ దాసరి ఇంద్రలక్ష్మి నర్సయ్య, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,500	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	55,777	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బిర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	80	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మ్యాడ్-2023-(తెలుగు)- 1.30, 7.30 : తంతిరాం చాప్టర్-2-10.25
స్క్రీన్-2	చిన్న(తెలుగు)-10.40; నగిలేటికథ(తెలుగు)-10.30; రాక్షసకావ్యం(తెలుగు)-4.30; స్కంద(తెలుగు)-7.30; మధురపూడి గ్రామం(తెలుగు)-10.30
స్క్రీన్-3	చిన్నా(తెలుగు)-1.30,4.30,7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రాక్షసకావ్యం(తెలుగు)-1.05; మ్యాడ్(తెలుగు)-4.00; జవాన్(హిందీ)- 6.50; స్కంద(తెలుగు)-10.15
స్క్రీన్-2	పే పెట్రోల్(ఇంగ్లీష్)-1.20; స్కంద(తెలుగు)- 3.35; గాడ్(తెలుగు)-7.05; మ్యాడ్(తెలుగు)-10.00
స్క్రీన్-3	మధురపూడి గ్రామం(తెలుగు)-2.45; పే పెట్రోల్(ఇంగ్లీష్)-5.05,7.20; నగిలేటి కథ(తెలుగు)-9.35
స్క్రీన్-4	తంతిరాం(తెలుగు)-2.20; చిన్నా(తెలుగు)-4.40; ది క్యార్పిన్స్(ఇంగ్లీష్)-7.40; మిషిన్ రాణిగంజ్(హిందీ)-10.15
దేవి	మ్యాడ్ (తెలుగు)-11.15,2.15; రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15
నటరాజ్	నీతోనే నేను (తెలుగు)
లలితామహల్	యూనివర్సిటీ(తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)